శ్రీరస్తు

స్త్రీల నవీన మంగళ హారతులు

[illegible]నుపాటల ననుసరించి

తాటి వీరయ్యా దాసుగారిచే

రచియింపబడినె

రేటూరు

బాపట్లతాలూకా (గుంటూరు జిల్లా

ప్రథమకూర్పు 1000 ప్రతులు

1939

సర్వస్వామ్యములు వెల 0-3-0

విజ్ఞప్తి

పాఠకమహాశయులారా !

ఇదివరలో ననేకు లనేకములగు పాటల పుస్తకముల స్త్రీ జనోపయుక్తములుగా రచియించి ప్రచురించియుండిరి. కించిత్ కవితాజ్ఞానము గలిగియుండుటచే కొందరుమిత్రులు గ్రామఫోను పాటల ననుసరించి మంగళహారతుల రూపముగా వ్రాసిన బాగుండునని నన్ను ప్రోత్సహింప నేడీ చిన్నిపొత్తమును వ్రాయ సాహసించితినిగాని అతిశయమేమియు లేదు. గాన నిందలి తప్పుల నొప్పులుగా భావించి నన్ను మన్నింతురని ప్రార్థించుచున్నాడను.

రేటూరు,
9—2—39.

ఇట్లు, తమవిధేయుడు
గ్రంథకర్త.

తాటివీరయ్యా దాసుగారిచే రచింపంబడిన యీ స్త్రీల నవీన మంగళహారతులు రసవంతముగానుండి నూతనశైలులతో నలరారి యానందజనకములుగా నున్నవి. ప్రథమ ప్రయత్నమైనను ఈకవి పరిశ్రమ కొనియాడదగి యున్నది.

ఇట్లు
ఉభయభాషాప్రవీణ
అబ్బరాజు వీరరాఘవయ్యా,
పండిట్, బోర్డు హైస్కూలు, బాపట్ల.

పో ష కు లు

గుంటూరు తాలూకా అమరావతీపుర వాస్తవ్యులు నగు

1 మ॥ రా॥ శ్రీ॥ అత్తోట నరిశింహంగారు, కరణంగారు.

2 ,, నూతలపాటి మురహరిరావుగారు, గ్రామ మునసబుగారు.

3 ,, కౌశిక సుబ్రహ్మణ్యంగారు.

4 ,, కోనేటి బాలిష్టరుగారు.

5 ,, వంకాయలపాటి ఫాలలోచనాచార్యులు గారు.

6 ,, యింటూరి తులశయ్యనాయుడుగారు.

7 ,, గుదె వెంకటస్వామినాయుడుగారు.

8 ,, నిమ్మా రాములునాయుడుగారు.

9 ,, పోలిసెట్టి పాపయ్యనాయుడుగారు.

10 ,, శివదాసు పుల్లయ్యనాయుడుగారు.

11 ,, చదలవాడ సుబ్బారాయుడు.

12 ,, చదలవాడ రత్నం.

గార్లకు నేనెంతయు కృతజ్ఞుడను. వీరికి సర్వదా పరమేశ్వరుడు ఆయురారోగ్య భాగ్యముల నొసంగు గాతమని ప్రార్థించు చున్నాడను.

ఇట్లు
గ్రంథకర్త.

స్త్రీల నవీన మంగళ హారతులు

1 (శ్రీరమామనోహర నిరత అను మాదిరి)

శ్రీగణాధిప సుజననుత । సురగణాధిపతి నుతచరిత
నాగభూషసుత హారతిదే కరు। ణారసభరిత ॥శ్రీ॥

1 అంబాప్రియసుత । యఖిలజనస్తుత
లంబోదర హే।రంబ గజానన ॥శ్రీ॥

2 దంతివదన యేక।దంత యాఖువాహా
సంతత వీరదా।సార్చిత చరణా ॥శ్రీ॥

2 (రార సుధాకర సుందరాకరా అనుమాదిరి)

హారతి గైకొనుమమ్మ భారతీ
చారునేత్ర సచ్చరిత్ర । సాధుపోషిణీ తల్లి ॥సా॥

1 సంకట వినాశనీ । సరసభాషిణీ
పంకజాసనుని రాణి । భక్తపోషిణీ తల్లి ॥భ॥

2 కారుణ్యగుణాకరి । కలుషహారిణీ
ధారుణి మూల్యపురి వీర।దాసపాలినీ తల్లి ॥దా॥

3 (నీరజభవముఖ సురాది వినుత అనుమాదిరి)

శ్రీరఘుకులజలధిజాత మహితవ్రతా।యుత అఅఅఅఅఅఅ ॥శ్రీ॥
హారతిదిగో।అమరావన।యాశ్రితజనపరిపాలన।కరుణను గైకోర
అఅఅఅఅఅఅ ॥శ్రీ॥

1 నిగమ వినుత దానవ దమన । నీరధిశయన రవిశశినయన,
ఖగపతివాహన సుందరవదన । కామితార్థఫలదా
మధుసూదన ॥శ్రీ॥

2 దురితరహిత ధన్యచరిత సద్గుణగణ పరమపురుష కరుణా।
కర కరినన్నుత ంకజచరణ కనకచేల వీరయదాసపాల॥శ్రీ॥

4 (నమస్తే మత్ప్రాణనాథా అను మాదిరి)

1 పరాత్మా దీనాళిపాలా । కృపాలోలా
పురారివినుత కేశవా।మురారి గొనుము హారతిదే ॥వ॥

1 కామితార్థ ప్రదాయ।కారుణ్యకులాబ్జదాయ
సామజవరగేయ సుర।సన్నుత సుందరకాయ
భూమిసుతాకృతగేయ । పుణ్యవిధాయ అలలలల ॥వ॥

2 భూరిపాపసంహార । బృందావనసంచార
మారనిభాకార స।న్మౌని విబుధమందార
వీరయదాసాధార । విశ్వవిహార అలఅలఅ ॥వ॥

5 (ఆనందా గోపాలకృష్ణ అనుమాదిరి)

శ్రీలోల కరుణాలవాలా । శ్రితజనపాలా హారతి ॥శ్రీ॥

1. ఖగవిహార । కలుషవిదూర । కామకోటిసుందరా
నిగమవినుత । నిర్మలచరిత । నిఖిలలోక వందిత
అలఅ ॥శ్రీ॥

2. శరధిశయన । సరిసిజనయన । సకలమునిజనపోషణా
పరమపురుష వీరదాస । పాలన విబుధావన అలఅ ॥శ్రీ॥

6 (శ్రీగోకులపాలన పావన అనుమాదిరి

శ్రీ పండరిపాలన హారతీ ||శ్రీ||
పాపవిదూర | ప్రవిమలహార ||శ్రీ||

1. జగదుద్ధార | జయ యదువీర
సుగుణాకర సదా | సూరివినుతపద ||శ్రీ||

2. కరుణాలోలా | కవిజనపాలా
ధరణిని వీరయ్య | దాస విలోలా ||శ్రీ||

7 (కమల దళలోచనా అనుమాదిరి)

సుజన సురపాలనా అఅఅఅఅఅ ||సు||
అజహర వినుత | యాగమువందిత ||సు||

1. శ్రీ కమలాపతి | గైకొనుహారతి
లోకనేత యతి | లోకకృపామతి ||సు||

2. సూరివినుత శశి | సుందరవదన
వీరదాస సదా | వినుత మృదుచరణ ||సు||

8 (నాప్రాణనాథ నాతోగూడి అనుమాదిరి)

శ్రీరామచంద్రా | సద్గుణసాంద్రా హారతీ
మనుజేంద్రా అఅఅఅఅఅ ||శ్రీ||

1. మారసుందరా | కారకృపాకర | సారతర మహోదారా
గైకోర | సువిచార | ధీరసూరిజన మందార జగదా|
ధార దోషవిదూర అఅఅఅఅఅ ||శ్రీ||

2. దినమణి కులపా । వన కరుణావన మునిజన మానస
సదనా । శశివదన మృగమధన।కదన।దనుజభంజన దాస
వీరయ్య కవి ।వినుత పాపవిమోచనా అఅఅఅఅఅఆ॥శ్రీ॥

9 (దానవమర్దన దశరథనందన అనుమాదిరి)

కర్పూరహారతి । గైకొను శ్రీపతి ।
కరివరదాయతి । కరుణామతి ।
దర్పవిదూరక। దైత్యవినాశక ।
ధర్మవిధాయక। దయతోసేవిక ॥క॥

1 పరమభక్తజన । పాపవిమోచన । పశుపతివందన । ఫణి
పతిశయన । అరవిందనయన నాగాంతక గమన । సుర
నుతచరణా । సూరిజనావన ॥క॥

2 మానితసుందర మణికిరీటధర। మహితగుణాకర । మంజు
లస్మేర । దీనదయాపర । దివ్యలోకభర । దానఘనా వీరదా
సాధారా అఅఅఅఅ ॥క॥

10 (భారతదేశా భూమాతా అనుమాదిరి)

హారతి దేరా । గైకోర । భూరిపాప పరిహార ॥హా॥

1 సారసాక్ష సుకుమారసుధీర । సకలలోక మందార। పారా
వారగ । ధీర వీరదాస భయవిదూర ॥హా॥

11 (మోహనమురళీ లోలా అనుమాదిరి)

శ్రీరఘునందన । హారతిదిగోర గైకోర ।
మారకోటి సుందరా । కార అఅఅఅఅ ॥శ్రీ॥

1 సారెకునీపద । సరసిజములనెద కోరిభజించెద।కోపమదేలా మారజనక రణధీరా । శ్రితమందార మేరుధీర । క్రూరదశ కంధర సంహార అలఅలఅ ॥శ్రీ॥

2 ధారుణి రేటూ । ర్వురమున వెలశిన ।
నీరజనాభా నినుమది దలచెడి
వీరయ దాసాధారా । నీదరిజేరా మది ।
గోర నను బ్రోవగ నికరావేరా అలఅలఅల ॥శ్రీ॥

12 (కోరిభజింతుగా గోవిందుగా మది అనుమాదిరి)

హారతిదే దీనావన శ్రీరఘువీరా ।
విమలాకారా అలఅలఅలఅలఅ ॥హా॥

1 శ్రీరమణీవర కారుణ్యాకర । క్రూరదనుజ సంహారా ।
క్షీరాబ్ధిశయన । శ్రితజనపాలన సారసదళనిభనయన
అలఅలఅలఅలఅ ॥క్షీ॥

2 మారజనక । నేరమెంచక । ధారుణితాటిపిరదాసపోషకా।
దారిజూపుమ ననునీవెడబాయక ॥హా॥

13 (అమ్మా నామనవిని విను మమ్మా అను మాదిరి)

రామా రఘువంశజలధిసోమ । రావణ
దైత్యవిరామా । హారతిదే శ్రీరామా అలఅలఅల॥రా ॥

1 మనుకులమున కౌసల్యాతనయుడవై జనన మంది
దనుజుల దునుమాడి మేటిధరణిభారము దీర్చినట్టి॥రామా ॥

2 పతిశాపవశమున | గ్రావంబై పడియున్న యానతి శాపము
బాపి భూరిసత్కీర్తిని గాంచినట్టి ॥రామా॥

3 వాసిగ రేటూరి పురనివాసుడైన. తాటి వీరయ్యదాసు
నేలినట్టి వరంధామా కారుణ్యసీమ ॥రామా॥

14 (గోపాల బాలక్రిష్ణా అను మాదిరి)

లోకైక మోహనాంగా ॥లో॥
గైకొనుహారతి | కారుణ్యమతి ॥లో॥

1 సుందరమురళీధర మునివందిత
సురగణసేవిత | సూరిజననుత ॥లో॥

2 తాపసజన పావన కరుణావన
ధరణిని వీరయదాసపాలన ॥లో॥

15 (అవనటనొంద తగునా అను మాదిరి)

లోకజనపాల కరుణా | లోల హారతిదె ॥లో
గైకొనుమి యదువీర | కలితకౌస్తుభహార ॥లో॥

1 వేణుగానవిలోల | విబుధజన పరిపాల
దానవాంతక పరాత్పర దాసజనలోల
సూనాస్త్రవైరినుత | సుజనమునివందిత
దీనావనా వీరదాస కరుణావన ॥లో॥

16 (రామా గుణధామా అను మాదిరి)

రామా రఘుకులవారిధి | సోమా | రాఘు
వ వంశ విరామా | హారతిగొనుమా ॥రా॥

1 కామారినుతాంఘ్రియుగళ । ఖగరాజతురంగ సకల ।
భూమీశ్వరవినుత పాద।భువన మోహన లోకనాధ ॥రా॥

2 కుండలిశయన శ్రీధర । పుండరీక లోచన
మండిత కోదండధారి। మదన మోహన మురారి ॥రా॥

3 వాసవసురమౌని బృంద । వందితచరణారవింద ।
భాసమాన తాటి వీరయ్య।దాసు నేలిన ముకుంద ॥రా॥

17 (యమునందన గోకులబాల అనుమాదిరి)

జయ హారతిదే గైకోరా ॥జ॥

భయపరిహార । ఖండనధీర
ప్రియభామణ ఖగ । హయవిహార ॥జయ॥

1. గోపీమనోహర । గోవర్ధనధర
ఆపదుద్ధార । యఘువిదూర ॥జయ॥

2. సురమునిపాలా । సుందరబాలా
కరుణను వీరయ్య । కవిపాలా ॥జయ॥

18 (మగవారి షోకుబూడ అనుమాదిరి)

రవివంశవార్ధిసోమ । రాక్షసవంశవిరామ।భువిజా
ధిపా విమలనామ । కర్పూరహారతి గొనుమ ॥రవి॥

1. పారావారా విహారా । భక్తమానస సంచార
కారుణ్యసుగుణపూర । కలుషకానన కుఠార ॥రవి॥

అనుపమానందలోల । హాటకాంచితచేల
వినుతధర్మ శాంతశీల । వీరయ్యదాస పాలా ॥రవి॥

19 (క్రిష్ణ మురళీ గానలోలా అనుమాదిరి)

హారతిదిగో । శ్రీరమేశా ॥హా॥
క్రూరదనుజ సం । హారధీర ॥హా॥

1. తారకనామ । దైవలలామ
వారణ శరణ । భవాబ్ధితరణ ॥హా॥

2. భువనాధారా । ప్రవిమలహారా
అవిరళవీర దా । సాధారా ॥హార॥

20 (సాధుజనావన రామా అనుమాదిరి)

హారతిదే రామచంద్రా । గుణసాంద్రా మను
జేంద్రా శ్రీరఘువంశాంబుధిచంద్రా అఅఅఅఅ ॥హా॥

1. చారుమేఘశరీరా కౌస్తుభ । హారా । వార్ధిగభీరా
సుకుమార । భవదూర । దశరథరాజేంద్రకుమారా
అఅఅఅఅ ॥హా॥

2. ధాత్రీవతి విబుధావన । పరమపవిత్రా పశుపతిమిత్రా।
ఖలజైత్రసుచరిత్ర । తాటివీరయ్య రంజితస్తోత్ర
అఅఅఅఅ ॥హా॥

21 (అమ్మానామనవినివినుమమ్మా అను మాదిరి)

హారతిగైకొనుమిదె । నారసనేత్ర నేడు
కోరియర్పించుచుంటి । శౌరీ అఅఅఅఅఅ ॥హా॥

1 ధరణీసుతనాయకశ్రీ । ధరసురముని పాలక
మురహరపీతాంబర కరి । వరదా కౌసల్యతనయ ॥హా॥

2 భావాతీతానుషంగ । భక్తసుహృదయాబ్జభృంగ।
దేవాఖగరాడ్తురంగ । ధృతసుదర్శనారథాంగ ॥హా॥

3 క్షితిరేటూర్పురనిలయ । శ్రీకరకరుణామయ
గతినీవేయనుచు దలచు । కవివీరయ్య దాసపాల ॥హార॥

22 (కావడిచిందు మట్టు)

మంగళమిదె శ్రీర । మావర గైకొను
గంగాధరాదివినుత । కౌసల్యసుత ॥గం॥

1 పరమభక్తజన । పాపవిమోచన
సరసిజదళనయన । సాకేతసదన ॥స॥

2 సకలదేవావన । సద్గుణాభరణా
ప్రకటదానవ హరణా । పరమపావన ॥ప్ర॥

3 ధారుణిరేటూరి । ధామశ్రీనరహరి
వీరయ్య దాసాధారి । విజితామరారి ॥వీ॥

23 (యేరీతిలభియించునో అనుమాదిరి)

కర్పూరా హారతిదే ఎవఎవఎవఎవ ॥క॥
గైకొను శ్రీపాండురంగ । గరుడతురంగ ॥క॥

1 కరుణాసాగర । కమలా మనోహర
సరసగుణాకర । సంకటచయహర
సురమునిపాలా । సురుచిరశీలా
ధరణిని వీరయ్య । దాసవిలోలా
సురుచిరవేషా । వరమృదుభాషా
పరమపురుషభవ । బంధవిమోచన ॥క॥

24 (ముద్దుల క్రిష్ణయ్య రారా అను మాదిరి)
రవికుల జలనిధి సోమా । గుణధామా శ్రీరామా ।
హారతిదే గైకొనుమా అఅఅఅఅ ॥రవి॥

1 భవభయహరణా । పావనచరణా
కవిజనపోషణ । కరుణాభరణా
యవిరళవిక్రమ । ధామా శుభనామా
రణభీమ రాజరాజ సుత్రామ అఅఅఅఅ ॥రవి॥

2 మారసుందరా।కార శుభాకార
పారావారవి । హార సుధీర
సూరివిబుధ మందారా । ఖలదూరా
రఘువీర । తాటివీరయ దాసాధార అఅఅఅఅ ॥రవి॥

25 (ననుదరియరాకుమో కపటీ అనుమాదిరి)
తరణికుల దీప హారతిదే ॥తర॥
పరమ, పురుష ॥తర॥

1 నీరజలోచన । భూరమణా రణ
ధీర । బుధావన । దురితదమన ॥తర॥

2 జ్ఞానప్రదీపక । దీనవినుతసువి । ధానవీర
దాసపాలన ॥తర॥

26 (ఆనందా గోపాలక్రిష్ణా అనుమాదిరి)
శ్రీగోపాలా । రాధాలోలా
శ్రితజనపాలా హారతీ ॥శ్రీగో॥

భోగిశయన । రవిశశినయన । పుణ్యజనబృందావన
ఆగమవినుత । సదమలచరిత యఖిలలోకసన్నుత ॥శ్రీగో॥
దురితదూర । యదుకులవీర । దుష్టశకటాసురహార
పరమపురుష వీరదాస। పాలన సుజనావన ॥శ్రీగో॥

27 (భారతదేశా భూమాతా అనుమాదిరి)
హారతిసీతా । భూజాత । లోకమాత
సుగుణోపేతా ॥హా॥

భూవలయమునను । బుట్టగఖలుడౌ రావణుండు
చెరబెట్ట । నీవరునిచె గూల్పించిన వీరదాసావని
పేజననీ ॥హార॥

28 (దశరధరామా అనుమాదిరి)
హారతిగొనుమా । శృంగారధామ
భవవిరామ ॥హార॥

ఇందుధరార్చితవరగో । విందామరమానిబృంద
వందితచరణారవింద । నందనందనముకుంద ॥హార॥

మారసుందరాకార । మఖపోషణఖగవిహార
భూరిదురితసంహార । వీరయదాసాధార ॥హార॥

29 (మేదిరనాసీప సోదరలక్ష్మణ అనుమాదిరి)
కర్పురహారతి ॥ గైకోనుశ్రీపతి
అర్పణజేసెద । నతిముదముననీకు ॥క॥

1 దేవశరణ్యా । దీనదయాళో
పావనశీలా । భక్తజనపాలా ॥క॥

2 దశరథనందన । దానవభంజన
పశుపతిమిత్రా । పంకజనేత్ర ॥కర్పూ॥

3 ధరణిని రేటూరి । పురమున వెలశిన
కరివరదా నాపై । కరుణజూపియు వేగ ॥క॥

4 వాసిగవీరయ్య । దాసునేలితివని
ఆశతోనిన్నునమ్మి। యనిశము వేడితి ॥క॥

30 (మధుసూదన హేమాధవా అనుమాదిరి)

శుభదాయకా । శ్రీనాయకా ॥శు॥
శృంగారధామ । హారతిగొనుమ
సూర్యసుధాకర లోచన ॥శు॥

1 కవిజనాళిపాలా । కరుణాలవాలా
రవివంశధీర । రమణీయహార
దివిజవినుత వీర । దాసదురితదూర ॥శు॥

31 (ముద్దులక్రిష్ణయ రారా అనుమాదిరి)

లోకజనావనరామా । గుణధామా జయభీమ
రావణదుర్వంశ వి। రామ అలఅలఅల ॥లో॥

1 నీకిదె కర్పురహారతి నిడెదను । గైకొనుమీ
నీకరుణను నరగని । పాకారిస్తుతనామా పరంధామా
శుభకామ । జలజాతబంధుకులసోమ అలఅలఅల ॥లోక॥

2 హారమకుటకేయూరధారి। వీరదాసహృత్సదన
విహారీ। ఘోరదోషపరిహార। సువిచార। రణధీర
శతకోటిమన్మథాకార అఅఅఅఅ ॥లో॥

32 (నామదిగలయ కోరికదాపణ అనుమాదిరి)

మంగళహారతి। మారజనకగొను
గంగాధరమిత్ర। కమలదళనేత్ర ॥మం॥

1 సురమునిపాలా। సురుచిరశీలా
ధరణీసుతవర। దానవసంహర ॥మం॥

2 ధారుణికేటూ। ద్వారవర విహార
నీరజనాభా। నినునమ్మితి శుభ ॥మం॥

33 (ఆటలాడుకోర నాముద్దులమూటగదర అనునూదిరి)

శ్రీరుక్మిణిలోలా। కర్పూర। హారతిగై
కోర గోపాల అఅఅఅఅ ॥శ్రీ॥

1 నారదాదినుత। నందగోపసుత
నాగశయన కరు। ణారసభరిత
ద్వారకపురవర। కారుణ్యాకర
వైరివినుతసుర। వందితధీరా అఅఅఅఅ ॥శ్రీ॥

2 మందరగిరిధర। మహితగుణాకర
సుందరాంచిత। సువిచార
బృందారకనుత। పుణ్యజనస్తుత
వందితవీరయ్య। వరద కృపామయ ॥శ్రీ॥

34 (రఘురామనామ అనుమాదిరి)

కరుణాలవాల శ్రీ । గోపబాలా । గైకొను హారతి
శ్రీలోలా ॥కరు॥

1 మురళిలోలా । మోహనబాలా
సురపాలా కరి । పరిపాలా॥ ॥కరు॥

2 పతితోద్ధారా । భండనధీరా
శ్రితవీరయుదా । సాధారా॥ ॥కరు॥

35 (శ్రీగోకులపాలన పావన అనుమాదిరి)

కృపాకరహారతీ । గైకొను
తాపవిదూర । దనుజ విదార ॥కృ॥

1 జగదాధార । జయరణశూర ।
ఖగవాహన హర । కార్ముకభంజన॥ ॥కృ॥

2 ధరకేటూరి । పురవిహారి
కరుణను వీరయ్య । కవిసేలిన శౌరి॥ ॥కృ॥

36 (భారతదేశాభూమాతా అను మాదిరి)

గోకులబాలా । శ్రీలోలా
హారతీ కృపాల । వాలా॥ ॥గో॥

1 గోపికారమణ । గోపరిపాలన । గోవర్ధనగిరి ధారీ
తాపసావన । ధరణినివీరయ్య । దాసార్చిత చరణా॥ ॥గో॥

37 (రఘుకుల భూషణా అను మాదిరి)

యదుకుల పావనా । కృష్ణా॥ ॥య॥
హారతిగైకొనవేలా । యనుపమానందలోలా॥ ॥య॥

1 సాధువంద్యసుర । సన్నుతచరణా
సకలలోకనుత । రాధారమణా॥ ॥య॥

2 ధరణి మూల్యపుర । వరవిహార ।
కరుణను వీరయ్య । కవిపరిపాలా॥ ॥య॥

38 (సరసిజదళాక్ష శౌరి అను మాదిరి)

పరమపురుష జయహారతిదే॥ ॥ప॥
గిరిజా వినుత యో । గీంద్రవందిత॥ ॥ప॥

1 సకల నిర్జరగణ । సన్నుతచరణా
శకటసంహారభవ । సాగర తరణా॥ ॥ప॥

2 భాసురచరిత । పవనజవినుత
భాసమాన వీర । దాసకృపావన। ॥ప॥

39 (సునో సునో అనుమాదిరి)

పరాత్పరా అఅఅఅఅఅ జయకర్పూర
హారతిగైకొను । మారాకారా ॥పరా॥

1. కరుణా భరణా । భూరమణా । మురహరసుర
వరనుతచరణా। కరీంద్రావన। కార్ముకహరణా ॥పరా॥

2. వాసవినుత । దైత్యాంతకధీర వాసవాదివందిత
సుకుమార భాసమాన వీర । దాసాధార ॥పరా॥

40 (మురళిగోకుల నందబాల అను మాదిరి)

భువనపాలన। పుణ్యమూర్తి
కవిజనస్తుత । కర్పూరహారతి ॥భు॥

1. వనజలోచన । వాలిమర్దన వాసవప్రముఖ
వందితచరణా ॥భు॥

2. పతితపావన । భక్తపోషణ
పన్నగశయన । పరమకృపావన ॥భు॥

41 (గోపాలకృష్ణ విఠలె అనుమాదిరి)

కర్పూరహారతిదిగో । గైకొను రంగవిఠలా
దర్పవిదూర విఠల । దైత్యవినాశవిఠలా ॥కర్పూ॥

1. పాపవినాశవిఠల । భక్తజనపాలవిఠల
తాపసవినుత వీర । దాసవరద విఠలా ॥కర్పూ॥

42 (బల్మాబహారెవాలె అనుమాదిరి)

శౌరీ కృపాలవాలా ॥శౌ॥
హారతి శుభగుణ జాలా ॥శౌ॥

1. భువనోద్ధార । యదుకులవీర । పూజితజనమందార ॥శౌ॥

2. ధరమూల్యపుర ని । వాసా వీర । దాసా
హృదయసంచారా ॥శౌ॥

43 (దయాభరణ ధాత్రీశ అనుమాదిరి)

జగన్మోహనాకార హారతిదే ఎఎఎఎఎ ॥జ
గొనుమీ ॥హా॥

1. సురగణసేవిత సుజనస్తుత అఅఅఅఅ ॥జగ
2. పరమకృపావన । భవ్యగుణా అఅఅఅఅ ॥జగ
3. ధరణిని వీరయ్య।దాసావనా అఅఅఅఅ ॥జగ

44 (యేదిరనాసీత సోదరలక్ష్మణ అను మాదిరి)

హారతిదేరఘు । వీరాగ్రగోర
చారుమేఘ శరీరా కర్పూర ॥హా॥

1 పాతకసంహార । పరమదయాకర
పీతాంబరధర । సీతామనోహర ॥హా॥

2 కరిపరిపాలా । కాంచనచేలా
సరసిజనాభా । సజ్జననుత శుభ ॥హార॥

3 పన్నగాశిహాయ । భక్తచిత్తనిలయ
సన్నుతవీరయ । సంరక్షణా జయ ॥హార॥

45 (రండయ్యా రండయ్యా అను మాదిరి)

కర్పూరహారతి । గైకొనుసీతాపతి ॥కర్పు॥
సర్పరాజభూషణా । సన్నుతమృదుభాషణా ॥కర్పు॥

1 రాక్షసకులమర్దన । రవికులవర్ధన
పక్షిరాడ్వాహన దీన । పాలనవిబుధావన ॥కర్పు

2 వనమాలాగళధారి । వాసవనన్నుతశౌరి
వనరుహాలోచన మూల్యపుర। వాసవీరదాసాధార ॥కర్పూ॥

46 (జాలము యేలనుర అను మాదిరి)

కర్పూరహారతి । గైకొను సత్యావతి
సర్పరాజ శయన యతి । సన్నుత కృపామతి ॥క॥

1 బృందావనవిహార । సుందరచరణార
వింద పాతకహార । నందనందన సుధీర ॥కర్పూ॥

2 పాకారినుతనామ । పండరిపురధామ
రాకేందునిభవదన । రాక్షసకులమర్దన ॥క॥

3 వాసిగరేటూరి । వాస శ్రీనరహరి
దాసవీరయ్యకవిని । దయను నేలిన శౌరి ॥క॥

47 (మేరేమాలాంబులాలో అను మాదిరి)

కీరపండరిపాలన । హారతిదే ॥కీర॥

1 ఘోరదురితవిదూర ఖలసం । హార దీనదయాపర । సారస
దళనేత్ర సురమునిసన్నుత పరాత్పర । భూరికృపాకర ।
మోహనాకారా ॥కీ॥

2 భాసురవరశీల మూల్యపురీశ బుధజనపాలక । వాసివీూ
రగ తాటివీరయ్య । దాసహృదయ నివాసకా । దాస
జనావనలోల కాంచనచేలా ॥కీర॥

48 (చాలును పోపోరా అనుమాదిరి)

మంగళమిదె గొనుమా । మాధవ జయ ॥మం॥

అంగనలెల్లరు । నతిభక్తితో నిడు ॥మం॥

1. సురలు మునులు వేడ । తరణివంశంబున.
ధరనుద్భవించిన । దైత్యాంతక ॥మం॥

2. మునివెంటనుజని । దనుజులపోరిగొని
ఘనముగ యాగమును । గాచిన రామ ॥మం॥

3. పరమేశ్వరు ధను । ర్భంగముచేసియు
ధరణిజగైకొనిన । తాపసవంద్య ॥మం॥

4. జనకాజ్ఞనుగొని । వనితయు దమ్ముడు
వెనురాగ వనములకు । జనినట్టిధీర ॥మం॥

5. వాలినివధియించి పద్మినీ ప్రియతనయునకు
నేలనొసంగిన । నీరధిశయన ॥మం॥

6. దెనలుమార్రోగ్రి సద్యశముబిండగను
దశకంధరునిగూల్చిన । పశుపతినుత ॥మం

7. వాసిగరేటూరి । వాస శ్రీనరహరి
దానవీరయ్య కవిని । దయనేలినశౌరి ॥మం॥

చెండ్ల పాటలు

49 (కాంతా యీాయ్యుగవనం అనుమాదిరి)

బాలారుక్మిణితోడ । బంతులాడుమి సుజనపాలా
బుధవినుత గోపబాలా అఅఅఅఅఅ ॥బాలా॥

1. మాలతి సంపెంగజాజి । మందారంబాది కుసుమ జాలములను నిన్నను బాలామణుల్ । చాలవింతయైన చెండ్లు సమకూర్చిరిగద కరుణాలోలా యిక నాడ జాలమేలా అలఅలఅలఅల ॥బాలా॥

50 (రారా ధీలోలా నాబాలా అనుమాదిరి)

శ్రీకృష్ణునితో గూడి పూల । చెండ్లాడవదేలా
రాకేందునిభానన శ్రీభీష్మక । రాజముద్దుబాలా॥
సరసకుజేరగ సిగ్గేలా । జేరగసిగ్గేలా నాడుమిా
చెలియరో యీవేళా ॥శ్రీ॥

1. మల్లెలు మొల్లలు మరివిరజాజులు । మాలతి సుమములును దెచ్చికూర్చిరి వింతగను కూర్చిరి వింతగను నాడుమిా । కోరిక దీరగను ॥శ్రీ॥

5. వాసవసురముఖ । వందితమూల్యపురీశుడు సద్ఘనుడు వీరయ్యదాసావనరతుడు । దాసావనరతుడు సకల జన సంరక్షకుడితడు ॥శ్రీ॥

సంపూర్ణము

లక్ష్మి పవర్ ప్రెస్, తెనాలి.

13621